# బాధితులకు సత్వరమే న్యాయం

గ్రీవెన్స్ డే సెల్ కి వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




9


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 9-9-2025
పేజీలు : 7






# నామినేటెడ్‌పై ఆశలు

కరీంనగర్ : స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పదవుల నియామకాలపై కాంగ్రెస్ కీలక నిర్ణ యం తీసుకుంది. గణేశ్ నిమజ్జనంలోపే నామినేటెడ్ పదవులను భర్తీచేయాలని శనివారం జరిగిన పార్టీ కోర్‌కమిటీ, పీఏసీ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాజ్యాంగ, న్యాయనిపుణులతో చర్చించేందుకు ఓ కమిటీని ఏర్పాటుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందకపోవడంతో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర మంత్రులతో కూడిన కమిటీని కాంగ్రెస్ నియమించింది. వీరు రాజ్యాంగ, న్యాయనిపుణులతో సంప్రదించాలని నిర్ణయించింది. ఈనెల 29న జరిగే క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తుది నిర్ణయం తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతమేరకు అధికారికంగా 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే వెళ్లాలని,లేని పక్షం లో పార్టీపరంగానైనా రిజర్వేషన్ కల్పించి స్థానిక ఎన్నికల ప్రక్రియను కోర్టు విధించిన సెప్టెంబరు నెలాఖరు గడువులోగా ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఈలోగా గణేశ్ చతుర్థి నుంచి నిమజ్జనం జరిగే లోపు నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తిచేయాలని నిర్ణయించింది. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల ఛైర్మన్లతో పాటు, వైస్‌ఛైర్మన్, డైరెక్టర్ పదవులనూ భర్తీ చేయాలని, ఇప్పటికే ఆశావహుల జాబితాలను పార్టీ జిల్లా పరిశీలకులు, ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా అధిష్టానానికి, సీఎంకు చేరవేశారు. నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ రావడంతో ఉమ్మడి జిల్లాలోనూ ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్

# ఆర్థిక సహాయం

రూ. 74,938 చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కృతజ్ఞతలు తెలిపిన బాలిక కుటుంబ సభ్యులు

2



సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది

# ఓటర్ జాబితా ప్రచురణ

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-08: సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

3



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 08:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన వి. గోవర్ధన్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఏ. పోషయ్య వృద్ధాప్యం లో ఉన్న తనకు ఇద్దరు కుమారులు సరిగ్గా చూసుకోవడం లేదని, తన కుమారులకు చెప్పి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన తీగల కొమురయ్య సర్వే నెంబర్ 34/ఏ లో గల 39 గుంటల భూమి కొత్త పాస్ పుస్తకంలో 36 గుంటలు మాత్రమే నమోదు అయిందని మిగిలిన భూమి తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి కుమార్ కు కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్

# బహిరంగ క్షమాపణలు చెప్పాలి

### - తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వసీం అహ్మద్

**మంథని, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** జనంసాక్షి విలేఖరి మాటేటి కుమార్ పై కమాన్ పూర్ ఏఎంసి చైర్మన్ వైనాల రాజు బూతులు తిడుతూ.. వీడియోలు సృష్టించి, నిరాధారమైన నిందలు వేస్తూ వాట్సాప్ గ్రూపుల్లో, ఫేస్బుక్ ఇతర సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున తప్పుడు ప్రచారాన్ని చేసి అవమానించడాన్ని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వసీం అహ్మద్ ఖండిచారు. ఓ వర్క్ కాంట్రాక్టు విషయంలో టెండర్ నుంచి తప్పుకోవడం కోసం మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధి వద్దనే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు కాంట్రాక్టర్ రూ. 30 కమిషన్ కింద వసూల్ చేశాడనే విశ్వసనీయ సమాచారం మేరకు తన జర్నలిస్టు వృత్తిలో భాగంగా.. జనంసాక్షి పత్రికలో వార్తను సదరు పత్రిక మంథని ఆర్ సి ఇంచార్జ్ (విలేఖరి) మాటేటి కుమార్ రాయడం జరిగిందన్నారు. ఇందులో విలేఖరి ఏ కాంట్రాక్టర్ పేరుగాని, ఏ నాయకుడు పేరు గాని, ఊరి పేరు కానీ రాయలేదన్నారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్న చందంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టులు, సంఘాలకు అతీతంగా ఈ ఘటనపై స్పందించి ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. అలాగే అధికార, ప్రతిపక్షం అని తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సైతం ఈ ఘటనపై స్పందించి ఖండించాల్సిందిగా కోరారు. తాను చేసిన తప్పును ఒప్పుకొని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు జనంసాక్షి విలేఖరి మాటేటి కుమార్ కు మూడు రోజుల్లోగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని లేనియెడల రాష్ట్ర జాతీయస్థాయిలో తీసుకెళ్లడంతో పాటు, చట్టపరంగా న్యాయం జరిగే వరకు పోరాడుతమన్నారు. అలాగే మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి సోదరుడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సైతం ఈ విషయంలో స్పందించి సదరు ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు పై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# కేంద్ర, రాష్ట్ర మహిళా చట్టాలపై అవగాహన సదస్సు



**మంథని, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** :మహిళలకు లబ్ధి చేకూర్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమం పథకాల గురించి సోమవారం అవగాహన కల్పించడం జరిగింది. మంథని సిడిపిఓ కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, నాషముక్త్ భారత్ బృందం పాల్గొని అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ హక్కులు, చట్టాలు పై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం, పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, మెన్స్ట్రువల్ హైజీన్, సైబర్ నేరాల గురుంచి, గృహ హింస చట్టం, పనిచేసే చోట వేధింపుల చట్టం, అంగన్వాడీ సేవలు, హెల్ప్ లైన్ నంబర్లు, 181,1098 సేవలు, షి టీం సేవ ల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ పుష్పలత, నషముక్త్ భారత్ శ్యామల, సోషల్ వర్కర్ సతీష్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ శ్రవణ్, ఔట్రీచ్ వర్కర్ హరీష్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్, అంగన్వాడీ సూపర్వైజర్లు స్వప్న, రజిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన



**చొప్పదండి, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):** మాల మహానాడు ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు సోమవారం నిరసన, ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ జీవో 99, వర్గీకరణ రోస్టర్ 22ను పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్ లను పక్కనపెట్టి అశాస్త్రీయంగా వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. 22 రోస్టర్ వల్ల విద్యా ,ఉద్యోగాలలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయం ఇన్చార్జికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్, నియోజకవర్గ ఇన్చార్జి కున మల్ల చంద్రయ్య, మండల అధ్యక్షుడు పిట్ట మనోహర్, పట్టణ అధ్యక్షుడు సంభోజి సునీల్, గంగాధర మండల అధ్యక్షుడు తాళ్ల సురేష్, కాయిత రాజు, రాజేష్ ,స్వామి, గ్రామ అధ్యక్షులు కాటమ్ శంకర్, అనంతుల శంకరయ్య, కట్టెకోల లక్ష్మణ్, గొల్లపెల్లి మోహన్, కడారి శంకర్, అనంతుల రాకేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల

# తుది ఓటర్ జాబితా ప్రచురణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ - పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-08:** సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే వివిధ గ్రామాలలో మున్సిపాల్టీల్లో విలీనం అవ్వడం కారణంగా 3 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయని, ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపిటిసి, 13 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని అన్నారు.ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా లో అర్హులైన నూతన ఓటర్ల ను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలపాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 8:(ప్రజా జ్యోతి)**
తంగళ్లపల్లి మండలం వేణుగోపాల్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పీసు మల్లా రెడ్డి కుమారుడు, సిరిసిల్ల సింగిల్ విండో ఉద్యోగి పీసు వెంకటరమణారెడ్డి ఆకస్మిక మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మండల బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించారు. ఉద్యోగి సర్వీసులోనే మరణించిన కారణంగా మృతుని కుటుంబానికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకోసం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కొండూరు రవీందర్‌రావు, జిల్లా సహకార శాఖ అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, సీనియర్ నాయకులు పడిగెల రాజు, దోర్నాల జయరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సహాయం

**రూ. 74,938 చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కృతజ్ఞతలు తెలిపిన బాలిక కుటుంబ సభ్యులు**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 08 (ప్రజా జ్యోతి**
బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి భాగ్య కూతురు వెన్నెముకకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నది. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను ఆ కుటుంబ సభ్యులు కలిసి విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ బాలిక వెన్నెముక శస్త్ర చికిత్స కోసం రూ. 74,938 ఆర్థిక సహాయం చెక్కును మిడిదొడ్డి భాగ్యకు సోమవారం అందజేశారు. తమ కూతురు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు మిడిదొడ్డి భాగ్య, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

### - సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**
క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథనిలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల 69వ జోనల్ పోటీలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గంలో క్రీడా స్థలాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ క్రీడాస్థలాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించారని అన్నారు. అలాగే హైదరాబాద్ లో క్రీడా యూనివర్సిటీ స్థాపించారని అన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో ఒలంపిక్ పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తు%శీ%దని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని



సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, క్రీడలలో పాల్గొనడం ద్వారా, ఆనందం, ఉత్సాహం, సంతృప్తి వంటి సానుకూల భావోద్వేగాలు కలుగుతాయని అన్నారు. క్రీడలు ఆడటానికి శ్రద్ధ, అప్రమత్తత అవసరం, ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ పోటీల్లో 26 జట్లు పాల్గొనగా, బాల బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ వోద్నాల శ్రీనివాస్, మండల విద్యాధికారులు దాసరి లక్ష్మీ, హరిప్రసాద్, జోనల్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్, పిడిలు, తదితరులు పాల్గొన్నారు.

## అదరగొట్టిన బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 8:**
కరీంనగర్ జిల్లాలో సోమవారం జరిగిన రాష్ట్రీయ ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అదరగొట్టారు. కుంగ్‌ఫూ, కరాటే కటాస్ విభాగంలో మంతెన సహస్రన్ గోల్డ్ మెడల్ సాధించాడు. ట్రినిటీ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా అతన్ని అభినందించారు. అలాగే సిహెచ్. శివపూర్ణేశ్వరీ సిల్వర్ మెడల్, సిహెచ్ అనన్య బ్రౌన్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా గంధం దీక్షిత్ సిల్వర్ మెడల్, గంధం వర్షిని గోల్డ్ మెడల్, మంతెన సాకేత్‌లను పెద్దపల్లి జిల్లా ఆల్ స్టైల్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ ఊదరి యాదగిరి అభినందించారు.

# పెద్దాపూర్ గ్రామైక్య సంఘంకు ప్రత్యేక అభినందనలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 08:

పెద్దాపూర్ గ్రామైక్య సంఘం కు ప్రత్యేక అభినందనలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం పెద్దాపూర్ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు డి.విజయ ను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెప్టెంబర్ 5 హైదరాబాద్ శిల్పారామం లో జరిగిన గురుపూజ మహోత్సవం కార్యక్రమంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంస పత్రాలు సన్మానం చేయడం జరిగిందని, మన పెద్దపల్లి జిల్లాలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహ గ్రామైక్య డి. విజయ ను సీఎం సన్మానించారు.అతి తక్కువ సమయంలో ఆదర్శ పాఠశాలను ఆధునికరించడం, 2024 లోనే జిల్లాలోని అత్యధికంగా ధాన్యం సేకరించడంతో గడువులోగా స్కూల్ యూనిఫామ్ అందజేయడం సంక్షేమ పథకాల అమలు వనమహోత్సవం అక్షరాస్యతలు చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు విజయకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారం అందించిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన మహిళా సంఘం ప్రతినిధికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ కాళిందిని, అడిషనల్ డి.ఆర్డి.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నార

# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-08:-

తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని , ఒక టీచర్ ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. స్వాగతం నృత్యం అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో మిగిలి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు 6 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. మన జిల్లాలో అవసరమైన మేర ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 48 మంది టీచర్లకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జడ్పీ సీఈవో నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.-

# నలుగురు వ్యక్తుల బైండోవర్

కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 08,ప్రజాజ్యోతి:

అక్రమంగా ఇసుక రవాణా చేసిన ముగ్గురు వ్యక్తులతో పాటు,అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడ్డ ఓ వ్యక్తిని సోమవారం కరీంనగర్ రూరల్ పోలీసులు స్థానిక తహసీల్దార్ రాజేశ్ ఎదుట బైండోవర్ చేశారు.కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి అఖిల్(22),ర్యాకం వెంకటేష్(32),కుంభం వెంకటేష్ లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డారు,అలాగే మూడు రోజుల క్రితం అక్రమంగా మద్యం అమ్ముతూ బెజ్జంకి శివ శంకర్ అనే వ్యక్తి పట్టుబడగా ఈ




నలుగురిని సోమవారం తాసిల్దార్ ఎదుట లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేయడం జరిగిందన్నారు,అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ నిఘా ఎప్పటికీ ఉంటుందని ఇప్పటికైనా వారు తమ పద్ధతులు మార్చుకోవాలని ఆయన సూచించారు.లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,

# గర్జనపల్లిలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

వీర్నపల్లి సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అక్షరాస్యత పట్ల అవగాహన ర్యాలీ తీశారు. గ్రామంలోని వృద్ధులకు, నిరక్షరాస్యులకు చదువు విలువ గురించి వివరిస్తూ, విద్య యొక్క ఆవశ్యకత గురించిన అవగాహన కల్పించారు. గ్రామ కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కూలేరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ, గ్రామంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు, చదువుకున్న యువత నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి ఈచ్ వన్ టీచ్ వన్ అనే ప్రోగ్రాంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మంజుల, సుల్తాన్ శ్రీనివాస్, కవిత , శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ. 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి అందజేత

మంథని, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించిన రూ. 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి సోమవారం అందజేశారు. మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మంత్రి మొ%శీ%దయ్య నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి శ్రీధర్ బాబు తెలుపగా సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% ఎల్ ఓ సి మంజూరు చేయించారు. చికిత్స కోసం మంజూరు చేయించిన ఎల్ ఓ సి ని మంత్రి ఆస్పత్రి సహాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు మొ%శీ%దయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల లో తారుపల్లి సెక్రటరీ ముత్యాల సందీప్



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 8

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామ సెక్రటరీ ముత్యాల సందీప్ ఉద్యోగుల క్రీడా పోటీలలో హైదరాబాదులో నీ ఎల్బి స్టేడియంలో ఈనెల 9 10 రెండు రోజులపాటు జరిగే హాకీ ఫుట్బాల్ సిమ్మిం గురాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు గతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు ఈయనను ఎంపీడీవో పూర్ణచందర్రావు ఎంపిఓ మహమ్మద్ హరి పు హుస్సేన్ సూపరింటెంట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ రంగు రవి జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి టైపిస్టు లక్ష్మణ్ తోటి పంచాయితీ కార్యదర్శులు కార్యాలయం సిబ్బంది అభినందించారు

# 17వ బెటాలియన్ లో పాత వస్తువుల వేలం:

## బెటాలియన్ కమాండెంట్ ఎం. ఐ. సురేష్

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)



రాజన్న సిరిసిల్ల జిల్లా 17వ పోలీస్ బెటాలియన్ సర్దాపూర్ లోని పాత టైర్లు, బ్యాటరీలు మరియు పాత ఇతర సామాన్లను తేది: 09-09-2025నుండి0-09-2025 వరకు 10:30 కి బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ లో వేలం వేయనున్నట్లు బెటాలియన్ కమాండెంట్ ఎం . ఐ. సురేష్ గారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు 8712657570 96526 08026 ఫోన్ నంబరు లను సంప్రదిస్తే పూర్తి వివరాల కోసం బెటాలియన్ సిబ్బంది తెలుజేస్తారని పేర్కొన్నారు.

# ఊసన్న పల్లె గ్రామ చిన్ని బాలల భక్త బృందం కోశాధికారిగా పెంట మల్లేష్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 8**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊసన్న పల్లె గ్రామంలోని చిన్ని బాలల భక్త బృందం కోశాధికారిగా పెంట మల్లేష్ ను కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు పెంట మల్లేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు కృషి చేసిన కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు భక్త బృందం అభివృద్ధికి పాటుపడుతున్నారు

# ఆర్జీవన్ లో మినీ మ్యూనిటీ హాల్ నిర్మాణం పై పరిశీలన



**గోదావరిఖని , సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి)**

సింగరేణి యాజమాన్యం ఆర్జీవన్ లో మినీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా సోమవారం ఆర్జీవన్ అధికారులు స్తానిక జియం కాలనీలో గుర్తింపు సంఘం యూనియన్ ప్రతినిధులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత సూపర్ బజార్ పరిసర ప్రాంతంలో మినీ కమ్యూనిటి హాలు నిర్మాణ స్థల ప్రతిపాదన,హాలు నిర్మాణం అంచనా వ్యయం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1 అధికారులు పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి,వసంత్ కుమార్ సివిల్ యస్.ఇ,ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం,మహేష్,వెంకట రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ పాఠశాల క్రీడోత్సవాల ముగింపు.

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 8 )**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని క్రీడా మైదానం లో గత మూడు రోజులు ఎస్ జి ఎఫ్ క్రీడలు కబడ్డీ ,కోకో ,వాలీబాల్, క్రీడలను నిర్వహించారు .దీనిలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ ,మండల అభివృద్ధి అధికారి సత్తయ్య చారి ,ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రైవేట్ పాఠశాలలో కరస్పాండెంట్లు పాల్గొన్నారు .వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు . ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయిలో పాల్గొనుటకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి తెలిపారు, ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ,విద్యా నైపుణ్యానికి కృషి చేస్తాయని సరియైన మెలకువలు హించి ఉన్నత శిఖరాలను అదిరోదించవచ్చు అన్నారు . మండల అభివృద్ధి అధికారి సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణకు క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, అక్బర్ ,సునంద ,దివ్య ,ప్రధానోపాధ్యాయులు మనోహర చారి, మధుమాలతి ,మురళీధర్ ,కుమారస్వామి ,చంద్రశేఖర్, వెంకటరమణ ,పాల్గొన్నారు.

# అట్టహాసంగా సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08 ( ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే క్రీడా పోటీల్లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా ఎస్ జి ఎఫ్ అండర్ 14,17 బాలికల కబడ్డీ, ఖో ఖో వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య, పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంధించుకోవాలన్నా లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్ జి ఎఫ్ పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, దేహ దారుఢ్యానికి దోహదపడుతాయని అన్నారు. ఇటీవల ప్రపంచస్థాయి అర్చరి పోటీలలో పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండలానికి చెందిన చికిత గోల్డ్ మెడల్ సాధించడం మనకు గర్వకారణం అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా మీకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని రాణించాలని అన్నారు. సుల్తానాబాద్ జోనల్ స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, జట్లు మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటాయి. ఈ కార్యక్రమంలో గౌట్ హైస్కూల్ పాఠశాల హెడ్మాస్టర్ రత్నాకర్ రెడ్డి, రాజ్ కుమార్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, జోనల్ కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి ప్రణయ్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, వివిధ మండలాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, సంధ్య, శ్రీవాణి, వెంకటలక్ష్మి, హరికృష్ణ, రాజేందర్, విష్ణు, శ్రీకాంత్, శ్రీనివాస్, సంపత్, ఇక్బాల్, సత్యం, శివ, అజ్జు, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# జి.ఒ. నంబర్ 3 డిఎ బకాయిలు విడుదల చేయాలి

## స్టేట్ టీచర్స్ యూనియన్ - జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్

**కోనరావుపేట: సెప్టెంబర్.08(ప్రజా జ్యోతి)**



ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడిపల్లి లో ఎస్టియు కోనరావుపేట మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉన్నారు. ఎన్నికలలో %ూుఖ% కోనరావుపేట మండల అధ్యక్షులుగా బి.రవి,మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్,కోశాధికారిగా చంద్రశేఖర్, ఆర్థిక శాఖ సభ్యులుగా శ్రీనివాస్, రజిత, మండల ఉపాధ్యక్షులుగా గంగాధర్, మండల మహిళ ఉపాధ్యక్షులుగా శారద, అపర్ణ, జిల్లా కార్యదర్శులుగా రవి, రమాకాంత్,,మండల కార్యదర్శులుగా శ్యామ్, జి. శేఖర్, ప్రవేశిక, సమీణ బాపు,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా %ూుఖ% జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం లు నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో విడుదల చేసిన డిఎ జిఒ నంబర్ 3 బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. 2023 లో ఇవ్వాల్సిన పి.ఆర్.సి ఇంతవరకు ఇవ్వలేదని, మరో పి.ఆర్.సి గడువు సమీపించేలా ఉందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పి.ఆర్.సి నివేదిక ఉత్తర్వులు తెప్పించి, అమలు చేయాలని కోరారు.

# బద్దెనపల్లి ఎంపీటీసీ పరిధిలో ఓట్ల సమస్యపై ఎంపీడీవోకి వినతిపత్రం



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 8: (ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంపీడీవో లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా బద్దెనపల్లి ఎంపీటీసీ పరిధిలో అసాధారణంగా ఎక్కువ ఓట్లు ఉండడంపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బద్దెనపల్లి ఎంపీటీసీ పరిధిలో పద్మా నగర్, ఇందిరమ్మ కాలనీ, కేసీఆర్ నగర్ కాలనీల ఓట్లు చేర్చడం వల్ల మొత్తం ఓట్ల సంఖ్య 5600కి చేరిందని, ఇది జిల్లాలోనే అత్యధికమని తెలిపారు. నిబంధనల ప్రకారం ఐదువేల ఓట్లు దాటితే కొత్త ఎంపీటీసీ స్థానాన్ని సృష్టించాలని అన్నారు. కావున మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలని లేదా కాలనీల ఓట్లను బద్దెనపల్లి ఎంపీటీసీ పరిధి నుండి తొలగించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజాభింకర్ రాజన్న, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామగౌడ్, బద్దెనపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరి ప్రసన్న నరసయ్య, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ అంజయ్య, సిపిఐ నాయకుడు సోమ నాగరాజు, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

# యూరియా కొరకు రోడ్డు ఎక్కిన బిఆర్ఎస్ శ్రేణులు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగాలం శ్రమించి అన్నం పెట్టే రైతన్న పంటలు ఎండిపోతున్న పట్టించుకోదా అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నియోజకవర్గంలోని రైతులు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం పెద్ద ఎత్తున రాజీవ్ రహదారిపై రాస్తారోకో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి రైతులకు అండగా నిలబడతామని రైతులు రాజును చేస్తామని సన్న వడ్లకు బోనస్ ఇస్తామంటూ 24 గంటలు కరెంటు ఇస్తామని అడుగు మందు పురుగుల మందులతో పాటు అన్ని రకాల ఫెర్టిలైజర్ ఫర్టిసైడ్ సీడ్స్ అందిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు బోనస్ అందించడంలో మొండి చేయి చూపించారని 24 గంటల కరెంటు దేవుడెరుగు కరెంటు కనుమరుగు అయిపోయింది అని వడ్ల కు బోనస్ అందిస్తాం అని చెప్పి అందించిన దాఖలాలు లేవని రైతుబంధు రుణమాఫీ చేసిన పాపాన పోలేదని వడ్లు విక్రయించిన అనంతరం ఇంట్లో ఫ్యాన్ కింద కూర్చుంటే అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని అనేక కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజా పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. యూరియా కోసం రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళన చెందుతున్నారని పోలీస్ పహారా మధ్య అన్నదాతలకు అరాకొరగా యూరియాను అందిస్తే పూర్తి స్థాయిలో పంటలు ఎండిపోతున్నాయని కనీసం ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని యూరియా ను అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రైతు ఇంట్లో కూర్చుంటేనే ఇంటికి యూరియా వచ్చేదని ప్రస్తుతం ఉదయం నుండి సాయంత్రం వరకు చెప్పులు లైన్లో పెట్టి పడిగాపులు కాస్తున్న యూరియా అందించే పరిస్థితి లేదని ఆరోపించారు. అనేకచోట్ల రైతులు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా కోసం రైతులే కాకుండా మహిళ రైతులు సైతం కొట్టుకునే పరిస్థితికి ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. ధర్నాలో ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనాన్ని భగ్నం చేసిన పోలీసులు**

ధర్నా రాస్తారోకో చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అప్రమత్తమై దిష్టిబొమ్మను లాగేసుకొని దహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం ర్యాలీగా బయలుదేరిన పార్టీ శ్రేణులు తాసిల్దార్ కార్యాలయంలో తక్షణమే రైతన్నకి యూరియా అందించాలని వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కి అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు గంట రాములు, తిరుపతి రెడ్డి, తానిపర్తి, మోహన్ రావు, జూపల్లి సందీప్ రావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్ పారుపల్లి గుణపతి,సూరశాం, బోయిని రాజ మల్లయ్య, దీకొండ భూమేష్, సంపత్, కూకట్ల గోపి, మోహన్ రెడ్డి, సాజిద్, అరుణ్ కుమార్ గౌడ్, తిప్పారపు దయాకర్, మెడగొని శ్రీకాంత్ గౌడ్, బండి సంపత్, సురేష్, పురం రమణ, బాబురావు, మొలుగూరి అంజయ్య గౌడ్, మైలారం నారాయణ, గట్టు శ్రీనివాస్ గౌడ్, క్యా దాసి చంద్రమౌళి, వాయిద్, కాంపల్లి రాజు, కోడం అజయ్, లతోపాటు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీఅధ్యక్షులు ఎల్లా గౌడ్ అనారోగ్యంతో మృతి

**- ఎల్లా గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**

**- ఎల్లాగౌడ్ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘననివాళులు**

**చిగురుమామిడి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీఅధ్యక్షులు కక్కెర్ల ఎల్లా గౌడ్(55) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్ ఎల్లా గౌడ్ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఎల్ల గౌడ్ మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. మాజీఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎల్లగౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందజేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎల్లాగౌడ్ చేసిన సేవలను గ్రామస్తులతో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో, నాయకులతో కలిసి పంచుకున్నారు. గ్రామంలో టెంట్ హౌస్ తోపాటు డెకరేషన్,వంటలు చేయడంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల మన్ననలను ఎల్లా గౌడ్ పొందారు. అందరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారు. పాల కేంద్రంలో డైరెక్టర్ గా పనిచేసి పాల ఉత్పత్తిదారులకు అండగా నిలిచారని రైతులు తెలిపారు. ఎల్లా గౌడ్ మృతి పట్ల గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,తాళ్లపల్లి రాజయ్య గౌడ్ తోపాటు తాజా మాజీఎంపీటీసీ మెడబోయిన తిరుపతిలు వారి మృతదేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. వారి మృతి తీరనిలోటని వారి సేవలను గుర్తు చేశారు. కాగా మృతుడు ఎల్లా గౌడ్ కు భార్య,ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు.

# వెంకటాపూర్ గాజులపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**గొర్రెలను డి కొట్టిన ద్విచక్ర వాహనం**

**ముగ్గురికి తీవ్ర గాయాలు**

**108 వాహనంలో ఆసుపత్రికి తరలించిన స్థానికులు**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్.

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలోని గాజులపల్లి వద్ద సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి పై ద్విచక్ర వాహనం గొర్రెలను ను ఢీ కొట్టి కింద పడటంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గంభీరావుపేట నుండి సిరిసిల్ల వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు రహదారిపై ముందు వెళ్తున్న గొర్రెలను ఢీ కొట్టి రోడ్డుపై పడ్డారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గొర్రెల కాపరికి కూడా తీవ్రంగా గాయ పడ్డాడు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు క్షత గాత్రులనువెంటనే 108 వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడ్డ వారి వివరాలు తెలియవలసివుంది.

# నూతన టాస్ ఫార్మర్, విద్యుత్ స్తంభాల బిగింపు



**గంభీరావుపేట సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి )**

గంభీరావుపేట్ మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువ మానేరు పారడంలో మల్లారెడ్డిపేట లోని వాగులో ఆనుకొని ఉన్న స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం కొట్టుకపోవడం జరగడంతో రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయి పొలాలకు నీళ్లు పారించడానికి జనరేటర్లు పెట్టి బోరుబావుల నుండి మోటార్లు నడిపిస్తున్నామని దానివల్ల రైతులకు:చాలా డబ్బులు ఖర్చు అవుతున్నాయని సస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావుకు రైతులు తెలుపగా వెంటనే స్పందించిన సెస్ డైరెక్టర్ సోమవారం రోజున నూతన ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించారు ఈ కార్యక్రమంలో సెస్ ఏ ఈ ఆనంద్ కుమార్ మల్లారెడ్డిపేట రైతులు పాల్గొన్నారు

# పి హెచ్ డి డాక్టరేపట్టా పొందిన శ్రీనివాసు. రెడ్డి సంఘం అభినందనలు



**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 8 )**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టర్ పొందిన శ్రీనివాసును ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వంగా గిరిధర్ రెడ్డి ,ప్రాక్స్ వైస్ చైర్మన్ వెంకట్ నర్సింహారెడ్డి, ఎలగందుల దేవరాజు ,కోట్లపేట రామ్ రెడ్డి ,రేడియో రమేష్ ,లో తదితరులు శ్రీనివాసులు అభినందించారు.

## మంథని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా



మంథని, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):
మంథని పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను సీపీ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని, గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.

## సత్రం సమ్మయ్యను పరామర్శించిన ఆర్జీ-3 ఐఎన్టీయూసీ నాయకులు



రామగిరి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :
రామగుండం ఆర్జీ%-%3 ఐఎన్టీయూసీ రెసిడెన్షియల్ కమిటీ సభ్యుడు సత్రం సమ్మయ్య తల్లి లక్ష్మీ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని సోమవారం ఐఎన్టీయూసీ ఆర్జీ%-%3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమార్, మద్ది రాజకుమార్, గిరివేని కొమురయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సందేల కుమార్ లు పరామర్శించి లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బత్తుల రమేష్, బుద్ధి సదానందం, మల్రి ఓదెలు, పిట్ కార్యదర్శులు రామిండ్ల మనోహర్, నరసింహా చారి, అసిస్టెంట్ కార్యదర్శి దుండే రాజేందర్ తదితరులు పాల్గొని, శ్రద్ధాంజలి ఘటించారు

## సుద్దాల మాజీ సర్పంచ్ ఏనుగు సుజాత దశదినకర్మ



కొనరావుపేట:
సెప్టెంబర్.08(ప్రజా జ్యోతి
సుద్దాల గ్రామ మొదటి మహిళ మాజీ సర్పంచ్ ఏనుగు సుజాత వేణుగోపాల్ రావు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కోల్పోవద్దని అన్నారు సుద్దాల గ్రామానికి చేసిన సేవలను ఎప్పటికీ మరువలేవని ఆమె జ్ఞాపకాలు గ్రామ ప్రజలందరికీ ప్రేరణగా నిలుస్తాయని గుర్తు చేశారు ఇటువంటి మహనీయుల ఆత్మ శాంతి పొందాలని కోరారు

# కరీంనగర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబి ర్యాలీ



కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి:
సోమవారం మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ లో మిలాద్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ ప్రజలు మత సామరస్యాన్ని పాటిస్తూ అన్ని పండుగలను కలిసిమెలిసి జరుపుకోవడం గొప్ప విషయమని ఆయన అన్నారు.ఇటీవల గణేష్ నిమజ్జనం రోజునే మిలాద్ ఉన్ నబి పండుగ రావడంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మిలాద్ కమిటీ పెద్దలు ర్యాలీని స్వచ్ఛందంగా మూడు రోజుల తర్వాత నిర్వహించాలని నిర్ణయించడం మత సామరస్యానికి నిదర్శనమని ఆయన కొనియాడారు.ర్యాలీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలు సురక్షితంగా పాల్గొనేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

## 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కరీంనగర్ ,రూరల్ ,సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి ):
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సోమవారం అవార్డులు అందజేసి, సన్మానించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కన్నం రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఆనందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# ఇల్లందకుంటలో ఓటర్ లిస్ట్ పై సమీక్ష సమావేశం



ఇల్లందకుంట,సెప్టెంబర్08 ( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండలం లోని 42 బూత్ ల ఓటర్ జాబితా ను ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీఓ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పరిశీలించారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. 42 బూత్ ల వారి గా ఓటర్ లిస్ట్ తయారు చేసి గ్రామ పంచాయతీ లకు పంపించమని ఎంపీడీవో తెలిపారు. ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే సంబందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు.. లక్ష్మణపల్లి లో ప్రజల సౌకర్యార్థం ఒక పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేయాల్సిందిగా అన్ని పార్టీల అధ్యక్షులు ఎంపీడీఓ కి తెలుపగా ఎంపీడీఓ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశం లో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి మాదారపు రత్నాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది కుమార్, బి ఆర్ ఎస్ ప్రతినిధి కంధాల కొమురెల్లి, సీపీఎం మండల కార్యదర్శి చెల్పూరి రాములు తదితరులు పాల్గొన్నారు..

# కోతుల నివారణ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు



కోనరావుపేట: సెప్టెంబర్.08(ప్రజా జ్యోతి)
కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోనరావుపేట మండలం కనగర్తి గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో కోతుల బెడదతో వేగలేకపోతున్నామని, తమ పంటలపై దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూలుకు వెళ్తున్న చిన్నారులపై కోతులు దాడి చేస్తున్నాయని దీంతో స్కూలుకు వెళ్లినందుకు చిన్నారులు జంకుతున్నారన్నారు. గ్రామంలో కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తమకు నష్టం జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో అనుపాటి భూమిరెడ్డి, తడక శ్రీనివాస్,పోగుల రాజిరెడ్డి, బెంద్రం శ్రీనివాస్ రెడ్డి, బడే స్వామి దాస్, నరసింహారెడ్డి, గంగారెడ్డి, రామ్రెడ్డి,లచ్చిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన దబ్బేట రవీందర్



**జమ్మికుంట, సెప్టెంబర్08( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ప్రధానోపాధ్యాయుడు దబ్బేట రవీందర్ ఉత్తమ ఉపాధ్యాయుని గా అవార్డు అందుకున్న సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రకృతి ప్రేమికుడు గుడిమిల్ల బలరాం కి ఉపాధ్యాయులకు ఆక్సిజన్ ప్లాంట్స్ అందజేస్తూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. మండల స్థాయిలో ఉత్త ఉపాధ్యాయుడిగా ఎన్నికైన దబ్బేట రవీందర్ ని జమ్మికుంట లో ఎమ్మార్వో, మండల విద్యాధికారి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించరాని అన్నారు.. ఈ కార్యక్రమంలో కోరపల్లి పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత రవీందర్ మాట్లాడుతూ... అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, ఇంకా నా పై బాధ్యత పెరిగిందని తెలిపారు..

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్



**ఇల్లందకుంట,సెప్టెంబర్08( ప్రజాజ్యోతి ):** మాల మహానాడు నాయకులను ఇల్లందకుంట పోలీసులు సోమవారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేశారు. ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి కి చెందిన కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం శ్రీనివాస్, సిరిసేడు కి చెందిన ఇల్లందకుంట మండల యూత్ అధ్యక్షులు గొట్టె రాజశేఖర్ లను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రం లో 99 జీవోను రద్దు చేసి, 22 రోస్టర్ పాయింట్ నుండి ఒకటవ రోస్టర్ పాయింట్ గా సవరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు సూచనలు చేసినప్పటికీ పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయ ముట్టడికి వెళ్తున్న తమని ఇల్లందకుంట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించరాని తెలిపారు..

## రాజస్థాన్ జోధ్ పూర్‌లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

### దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం - జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు



**జమ్మికుంట, సెప్టెంబర్ 08 ( ప్రజాజ్యోతి** జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈ నెల 11, 12, 13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపురావు తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్దిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని సోమవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్ (ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారన్నారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారంఇంటర్మీడియట్ విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు ప్రారంభించారు. హార్ట్ ఫుల్ నెస్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కన్వీనర్ మంచాల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులు మూడు రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ధ్యానం పైన అవగాహన కలిగి ఉండాలని,నిత్యం ధ్యానం చేయడం వల్ల అనేక శారీరక,మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చని తద్వారా చదువుపైన ఏకాగ్రత సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణు,కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ తిరుపతి,అధ్యాపకులు ,ఆఫీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు

**- జమ్మికుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం.**

**- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.**



**జమ్మికుంట, సెప్టెంబర్08( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో అనేక ప్రయోజనాలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాల నుండి బాలికలు అండర్ 14 , 17 విభాగాలలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన జట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్, ప్రేమలత, వివిధ పాఠశాల పి టి లు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ముగిసిన ఈఎంఆర్ఎస్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు



**కోనరావుపేట: సెప్టెంబర్.08(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలం మరిమడ్లలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈఎంఆర్ఎస్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో రాష్ట్రం నుండి 23 జట్లు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన టీం లకు, క్రీడాకారులకు బహుమతులతో పాటు మెడల్స్ సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ ఆర్ఎస్ యాదవ్, స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్య నాయక్ లు అందజేశారు. ఈ పోటీలో కబడ్డీలో విన్నర్ గా పాల్వంచ టీం, రన్నర్ గా కొత్తగూడ టీంలు నిలిచాయి. ఖో ఖో లో విన్నర్ గా ఎల్లారెడ్డిపేట టీం, రన్నర్గా ఇందల్వాయి, వాలీబాల్ లో విన్నర్గా ఇందల్వాయి, రన్నర్ గా దుమ్ముగూడెం, హ్యాండ్ బాల్ లో విన్నర్ గా కురివి, రన్నర్ గా కల్వకుర్తి, ఫుట్బాల్ లో విన్నర్ గా గండుగులపల్లి టీం, రన్నర్ గా ఎల్లారెడ్డిపేట, బాస్కెట్బాల్ లో విన్నర్ గా గాంధారి, రన్నర్ గా బాలానగర్, హాకీ లో విన్నర్ గా గండుగులపల్లి, గన్నవరం ఎల్లారెడ్డిపేట్ టీంలు విజేతలుగా నిలిచాయి.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి



**రామగిరి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** సెంటినరీ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్%-%పోర్ట్ హై స్కూల్, బేగంపేట లో గల సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి తిరుపతి రెడ్డి నీ శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా తిరుపతి రెడ్డి ఎంపికపై పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమర్జనంలు

### సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

### జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్



**జగిత్యాల, సెప్టెంబర్08,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలో క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ గత నెల 27వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖ, గంగపుత్రులసహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అన్నారు గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటిఅవాంచనీయసంఘటనలు జరగకుండానిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్స సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలుతెలియజేశారు జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారంవల్ల గణేష్ఉత్సవాలునిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 08, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లాలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం రాష్ట్ర అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల ప్రకారం 2025 సెప్టెంబర్ 08 సోమవారం రోజున అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల పోటీలు వ్యాసరచన, డ్రాయింగ్, ర్యాలీలు ,నినాదాల పోటీలు నిర్వహించి అక్షరాస్యత ప్రాముఖ్యతను గూర్చి పిల్లలకు తెలిసేలా నిర్వహించారు ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంపు ఉన్నత పాఠశాలలో పోటీల నిర్వహణను ఉలాస్ లయిజన్ ఆఫీసర్ ప్రతాపరావు ,జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మహేష్ ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి గపర్యవేక్షించి విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి , ర్యాలీ నిర్వహించి విద్యా ప్రాముఖ్యతను గూర్చి వివరించారు తదుపరి విద్యార్థులచే రకరకాల నినాదాలు చెప్పించి విద్యా ప్రాముఖ్యతను భవిష్యత్తులో ఇతరుల మీద ఆధారపడకుండా ఎలా జీవించాలో విద్యార్థులకు తెలియచేశారు

# జీవితమే గొప్ప గురువు, అనుభవమే నిజమైన పాఠశాల

## గతాన్ని అర్థం చేసుకున్నవాడు భవిష్యత్తును నిర్మించగలడు



**గోల్లపల్లి, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** నేటి యుగం లో మనిషి ఈ లోకంలో పుట్టింది యాదృచ్ఛికం కాదు ఒక గమ్యంతో కానీ ఆ గమ్యాన్ని చేరుకోవడం కోసం ఎన్నో మార్గాలను అన్వేషిస్తూనే ఉంటాడు చదువులు, సాహిత్యం, మతగ్రంథాలు, జ్ఞాన సంపద ఇవన్నీ అవసరమే అయినప్పటికీ మనిషికి అత్యంత విలువైన పాఠం నేర్పేది అతను ఎదుర్కొన్న అనుభవాలే ఒకసారి మన జీవితాన్ని వెనక్కి తిప్పి చూస్తే మనం ఎక్కడ సరిగ్గా నడిచామో ఎక్కడ జారిపడామో ఎక్కడ ఆగిపోయామో స్పష్టంగా తెలుస్తుంది ఆ పాఠాలే మనల్ని భవిష్యత్తు వైపు తీసుకెళ్లే పునాది రాళ్లు అవుతాయి జీవితం అనేది అనేక పరీక్షలతో కూడిన ఒక పెద్ద విశ్వవిద్యాలయం ఇక్కడ ప్రతీ అనుభవమే ఒక సబ్జెక్టు ప్రతీ తప్పే ఒక ఎగ్జామ్ ప్రతీ విజయం ఒక రిజల్ట్ చదివే పుస్తకాలు మనకు జ్ఞానం ఇస్తాయి కాని అనుభవం ఇచ్చే జ్ఞానం జీవితాంతం మనతో పాటు ఉంటుంది ఇది తాత్కాలికం కాదు సామాజిక కోణంసమాజంలో మనం ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో మన అనుభవాలు నేర్పుతాయి మనం చేసిన ఒక తప్పు వల్ల ఒక కుటుంబం నష్టపోయిందని చూస్తే దానిని మళ్లీ చేయకూడదనే జాగ్రత్త మనకు కలుగుతుంది మనం చేసిన ఒక మంచి పని వందల మందికి ఉపయోగపడితే అలాంటి పనులను మరల చేయాలనే ఉత్సాహంపెరుగుతుందిసమాజంమన ప్రవర్తనతో మలచబడుతుంది ప్రతి వ్యక్తి తన గత అనుభవాలను విశ్లేషించి, సమాజానికి ఆదర్శంగా నిలిస్తేనేనిజమైనమార్పు సాధ్యమవుతుంది ఆధ్యాత్మిక కోణంసనాతన ధర్మం చెబుతున్న ఒక గొప్ప సూత్రం ఏమిటంటే తప్పిదం చేసినవాడు పాపి కాదు, అదే తప్పును పునరావృతం చేసినవాడే నిజమైన పాపి అవుతాడు మన తప్పులనుసరిదిద్దుకోవడం మనలోని దుర్గుణాలను తొలగించుకోవడం మనలోని సత్ప్రవర్తనను పెంపొందించుకోవడం అనుభవంతోనే సాధ్యమవుతుంది శాస్త్రాలు ఒక మార్గం చూపుతాయి కానీ మనసులో నిజమైన మార్పు అనుభవంతోనే వస్తుంది ప్రతి పరీక్షలో ప్రతి ఓటమిలో దేవుని సంకేతం దాగి ఉంటుంది వాటిని గ్రహించినవారే ఆధ్యాత్మికంగా ఎదుగుతారుచట్టపరమైన కోణంభారత రాజ్యాంగం న్యాయ వ్యవస్థ కూడా మనిషికి తప్పు చేసినప్పుడు రెండవ అవకాశం ఇస్తుంది జైలు శిక్ష కూడా శిక్షించడమే లక్ష్యంగా కాకుండాన్సంస్కరించడమే ప్రధాన లక్ష్యం అంటే సమాజం మన అనుభవాల ద్వారా నేర్చుకోవాలని కోరుతోంది తప్పు చేసినవాడిని శిక్షించడం కంటే అతను దాని ద్వారా పాఠం నేర్చుకోవడం మరింత ముఖ్యమని చట్టవ్యవస్థ గుర్తిస్తోంది ఇది మన అనుభవాలకే ఇచ్చిన గౌరవం అందువల్ల మనిషి జీవితం పుస్తకాలతో మాత్రమే మలచబడదు తనఅనుభవాలతోనే నిజమైన జ్ఞానం పొందుతాడు కాబట్టి ఎప్పటికప్పుడు మన గతాన్ని పునరాలోచన చేసుకుంటూ దానిలోని మంచి పాఠాలను భవిష్యత్తుకు ఉపయోగించుకుంటే మనజీవితంసార్థకమవుతుంది.

## అనంతుల భూమయ్యసామాజిక కార్యకర్త మానసిక కౌన్సిలర్,సనాతన ధర్మ విశ్వాసి,

# గోల్లపల్లి మహాలయ అమావాస్య, పితృఋణానికి ప్రతీక, ధర్మబోధకు పునాది



**గొల్లపల్లి, సెప్టెంబర్ 8, 2025 (ప్రజా జ్యోతి)**

భారతీయ సనాతన సంప్రదాయంలో మహాలయ అమావాస్య ఒక మహత్తర ఆధ్యాత్మిక దినమని గౌరవప్రదంగా భావిస్తారని, ఇది పితృదేవతలకు అర్పించే శ్రద్ధా ఘడియ అని అనంతుల భూమయ్య మా ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసానికి ముందు పక్షం అంటే పితృపక్షం, ఆ కాలంలో చివరి రోజు మహాలయ అమావాస్యగా వస్తుందని ఆయన వివరించారు. ఈ రోజు పితృతర్పణం, పిండప్రదానం, శ్రద్ధకార్యాలు చేయడం వలన పితృదేవతలు సంతృప్తి చెంది సంతానానికి సుభిక్షం కలుగుతుందని భూమయ్య గారు అన్నారు.సనాతన ధర్మంలోని మూడు ఋణాల్లో పితృఋణం ప్రతి మనిషికి పుట్టుకతోనే ఏర్పడుతుందని, తల్లిదండ్రులు, తాతముత్తాతలు మనకు శరీరాన్ని, జీవనాధారాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. మహాలయ అమావాస్య రోజున పితృకార్యాలు చేయడం ద్వారా ఆత్మశాంతి కలిగి, భవిష్యత్తు తరాలు ఆశీర్వదించబడతాయని ఆయన చెప్పారు. ఉదయం పవిత్ర స్నానం చేసి, తర్పణం చేయడం, పిండప్రదానం చేసి గోవు, కాకి, కుక్కలకు అన్నం పెట్టడం, పేదలకు భోజనం పెట్టడం వలన అపూర్వ పుణ్యం లభిస్తుందని వివరించారు. ధాన్యం వస్త్రం, దీపం, పంచపాత్ర దానం ఈ రోజున ప్రత్యేక ఫలితాన్నిస్తుందని అన్నారు.కేవలం మహాలయ అమావాస్య రోజే కాకుండా ప్రతిరోజూ చిన్న ఆచారాలు పాటించడం అవసరమని భూమయ్య గారు సూచించారు. గంగాజలం చల్లడం, పూర్వీకులను స్మరించడం, తల్లిదండ్రులను గౌరవించడం, కాకులకు అన్నముక్క పెట్టడం ఇవే నిజమైన శ్రద్ధ అని పేర్కొన్నారు. పేదలకు, అనాధాశ్రమాలకు అన్నదానం చేయడం కూడా పితృదేవతలకు చేసే మహా పూజలతో సమానం అని తెలిపారు.నేటి యువతకు ఈ అమావాస్య ఒక గొప్ప బోధనని ఆయన వివరించారు. పూర్వీకులను గౌరవించడం కేవలం ఆచారపరమైన కర్తవ్యమే కాదు, అది ప్రతి యువకుడి జీవన విధానంగా మారాలని ఆయన అన్నారు. పెద్దలను గౌరవించడం తల్లిదండ్రుల ఆజ్ఞను పాటించడం, వారి ఆశయాలను నెరవేర్చడం పితృసేవలో భాగమని భూమయ్య గారు స్పష్టం చేశారు మనకు లభిస్తున్న విద్య, సంపద జ్ఞానం అన్నీ పూర్వీకుల త్యాగాల వలననే అని ఆయన నొక్కి చెప్పారు.చివరగా అనంతుల భూమయ్య అన్నారు మహాలయ అమావాస్య మనకు ఇచ్చే సందేశం చాలా లోతైనది. పితృదేవతలను గౌరవించు వంశపారంపర్యాన్ని మర్చిపోకు నీ జీవితాన్ని ధర్మమార్గంలో నడిపించు ఇలా చేస్తే పితృదేవతలు సంతోషిస్తారు సనాతన ధర్మం నిలిచి ఉంటుంది సమాజం నైతికతతో నిండ నిండుతుంది

## బాధితులకు సత్వరమే న్యాయం

### గ్రీవెన్స్ డే సెల్ కి వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి

### చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్

**జగిత్యాల, సెప్టెంబర్08,ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లాలోని గ్రీవెన్ సెల్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచనలు చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రతిసోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# సనాతన ధర్మ సారాన్ని మరచిన తరం

## పండుగల ఆనందం వెనుక ఉన్న శాస్త్రబోధను తెలుసుకోవలసిన అవసరం



**జగిత్యాల, సెప్టెంబర్08, ప్రజాజ్యోతి**

నేటి కాలంలో ఇప్పటి యువత సంప్రదాయాలతో వేదిక మాత్రమే పంచుకుంటున్నట్లుగా ఉందాని అనుభవం సత్యం పండుగలను సువాసనలతో న్యూవత్‌స్టైల్ అలంకారాలతో బహుళమ్మైన వేడుకల బృందాలతోఆప్యాయంగా చేసుకుంటున్నాం కానీ ఆ పండుగల వెనుక ఉన్న అంతర్గత తాత్త్వికత శాస్త్రబోధ మనస్సు మార్పు లక్ష్యాల విశదీకరణ పాక్షికంగా లేదా సారంలేదు ఇది ఒక సామాజిక దేవా గమనిక ఆచారాలను పర్యటన స్వరూపంగా చేసుకుంటే ఆ పవిత్రత దారుణంగా ఖాళీ అవుతుంది పండుగలు మన సమాజానికి గాఢమైనవిద్యాసూక్తులను ఆచారాధారిత జీవనశైలిని సమాజంలో సమగ్ర బాధ్యత భావనను, ప్రకృతి మార్గదర్శకత్వాన్ని బోధిస్తాయి వాటి భావజాలాన్ని మారకుండా రక్షించడం ప్రతి తరం బాధ్యతసనాతన ధర్మ అంటే కేవలం పూజా విధానాల సమాహారం కాదున్‌అది జీవితాన్ని ఎలా జీవించాలో కుటుంబాన్ని సమాజాన్ని ప్రకృతిని ఎలా గౌరవించాలో సూచించే శాశ్వత అమలుల సమాహారం పండుగలుఆశాశ్వతమార్గ దర్శకాలను సాంఘిక జ్ఞాపకంగా నిలుపుతాయి ఆచారాలు, వ్రతాలు సంగీతాలు నాటకాలు ఇవన్నీ ఒక విద్యా పద్ధతిగా పనిచేస్తాయి పలుకుబడి ద్వారా ఆత్మను శుద్ధి చేయడం సందేశాల్ని కథల రూపంలో తరలించడం సామూహిక అనుబంధాలను బలపరచడంపండుగల శాస్త్రబోధను అర్థం చేసుకోవాలి అంటే వాటి చరిత్ర ప్రామాణిక గ్రంథాలలో ఉన్న తాత్త్విక నిర్వచనాలు పండుగలలో పాటించే సంస్కారాలందరి మందలైన ప్రయోజనాన్ని తెలుసుకోవాలి ఉదాహరణకు దీపావళి మనసులోని అన్తస్తపు చీకటిని ప్రసరించే అజ్ఞానాన్ని ఆత్మవివేక దీపముతో తొలగించే సంకేతంగా భావిస్తే ఇంటిని శుభ్రం చేయడం దీపాల వెలిగించడం పరస్పర ఆశీర్వాదాల ప్రసంగం అన్నీ ఆ లోకవీస్కరణకు దోహదపడతాయి నవరాత్రి ఆరంభం ఆత్మశక్తి శ్రద్ధ ఆత్మనియంత్రణకు నిర్దేశిత సమయం ఉపవాసం జాగరణలు ఆచరణలో నియమాన్ని ఇష్టానుసారం చైతన్యాన్ని కలిగిస్తాయి సంక్రాంతి పంతంగుల కాలానికి చెందిన పండుగలు వ్యవసాయభాగస్వామ్యాన్ని గుర్తు చేసి ప్రకృతికి కృతజ్ఞత ప్రకటించవలసిన సందర్భాలు హెూలీ సామాజిక సమీకరణానికి పాత శత్రుత్వాలను వదిలి దోస్తీని పునరుజ్జీవింపచేయడానికి ఆధారంగా నిలుస్తుంది పితృపంచం, శ్రాద్ధకర్మలు మన మూలాలకు, వంశపారంపర్యానికి కృతజ్ఞతను తెలియజేయడానికి, జీవ సంబంధాల నిరంతరతను గుర్తు చేయడానికి జరిగే పవిత్ర కర్మకాండాలు శాస్త్రబోధలో ఉన్న ప్రత్యక్ష కారణాలు మాత్రమే కాదు, అంతర్గత జీవన శైలికి సంబంధించిన భావనలు కూడా ముఖ్యము శ్రుతి, స్మృతి, పురాణాల శాస్త్రీయ ఉపదేశాలు పండుగల రూపంలో సామాజిక జ్ఞానోపద్రవానాన్ని కలిగిస్తాయి మంత్రాల శబ్దపునర్నిమిత్తం మానసిక స్థితిని శాంతపరచడం, పూజా విధానాలలోని శారీరక చర్యలు మనశ్శరీర సంబంధ వ్యవస్థపై నేర్పుదల చూపించడం వంటి అంశాలు ఉన్నాయని పురాణకథ అనేక సార్లు సూచిస్తుంది. సాధారణంగా ప్రజలలో ఇది తెలియకపోయినా అనుభవాత్మకంగా చాలా ఆచారాలు మానసిక, శారీరక, సామాజిక ప్రయోజనాలను కలిగి ఉంటాయిఇలాంటి సంప్రదాయ ధోరణుల బాహ్య రూపాలకే పరిమితం కావడమంటే మేము ఒక తత్వశూన్యతకు వెళ్తున్నామనే ముప్పు ఉద్భవిస్తుంది పండుగల వాణిజ్యీకరణ హేర్వేశాల వేడుకలలో గడిపే సమయం ఎక్కువవ్వడం వలన ఆత్మీయమైన భావజాలం పోవచ్చు. పరీక్షార్థకంగా ఏర్పడిన ఆచారాలు అర్థమేమిటో తెలియని రీతిలో పునరావృతం చేయడం వల్ల ప్రజలలో స్థానిక జ్ఞానం ఆత్మహీనతకు గురవుతుంది. ఎక్కువగా జరగేది పండుగలను తక్కువ అర్థంతో, ఎక్కువ భద్రతలో తప్పుగా ఆలోచించి పయనించడం ఈ పరిస్థితిని మార్చడానికి కుటుంబాలనుంచి ప్రారంభించాల్సిన మార్గదర్శక చర్యలు స్పష్టంగా ఉండాలి చిన్నపిల్లలకి పండుగవిషయమై కథలుగా, రచనా రూపంలో, సంగీతంలో అర్థాన్ని చెప్తే వారు ఆచారాలను గృహించే సమయంలో ఆ భావజాలాన్ని తెలుసుకుంటారు. పండుగల మహత్యాన్ని బోధించే సందర్భాలు పాఠశాల స్థాయిలో పెట్టాలిబీ పాఠశాలల్లో పండుగల వాస్తవ కారణాలు, శాస్త్రబోధ, పరస్పర సంబంధాల విలువలను తెలుగులోబోధించాలికొనసాగించడానికి తల్లిదండ్రులు, గురువులు, పండితులు కలిసి సంభాషణలు ఏర్పాటు చేయాలిబీ ప్రార్థనా, పూజా విధానాలను చేయబోయే ముందు ఆ చర్య వెనుక ఉన్న కారణాన్ని చిన్నారులకు వివరణగా చెప్పటం అవసరం సంఘ స్థాయిలో ఆలయాలు, పరిషత్తులు కూడా పండితులపై పైకప్పు బాధ్యత వహించాలి పూజారులు, పండితులు ప్రజలకు శాస్త్రాలకు అనుగుణంగా, సులభమైన భాషలో ఆచారాల అర్థాన్ని వివరించాలీ. పండుగాల సంబరాల్లో కథాచరణలు, ఉపన్యాసాలు, రాగాల ద్వారా గాఢమైన భావాలను ప్రజల దృష్టికి తీసుకొచ్చే కార్యక్రమాలు జారవడాలి ఊర్లు, నగరాల్లో జరిగే కళా, సాంస్కృతిక వేదికలు యువతనుఆకర్షించాల్సిన రూపంలో ఉండాలి లఘు నాటకాలు, ఫోక్ పాటలు, నాట్య ప్రదర్శనలు పంచాంగ ప్రకారంగా పండుగల మహిమను తెలియజేస్తే బాగా పనిచేస్తుంది. ఇక విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు ఈ అంశంలో పరిశోధన, విద్యారూపక కార్యక్రమాల్ని పెంచాలి శాస్త్రబోధను సమగ్రంగా అధ్యయనం చేయడానికి భారతీయ విజ్ఞానం, సంప్రదాయ వైజ్ఞానికతపై కోర్సులు ఏర్పాటు చేయాలి స్థానిక భాషలో గ్రంథాలై సుగమీకరణ, అనువాదాలు, పిల్లల కోసం సరళీకృత సంస్కరణలు సిద్ధం చేయాలి సాంఘిక మాధ్యమాలను తెలుగుతో ఆసక్తికరంగా ఉపయోగించడం యూత్‌కు చేరుకోవడం అవసరం డిజిటల్ కథా చిత్రాలు, చిన్నపిల్లల పాటలు, వ్లాగ్-సిరీస్‌ల రూపంలో పండుగల అర్థాన్ని తెలియజేసే పని చేయాలిమరియు ముఖ్యంగా పండుగలను పౌర ఉత్తరదాయిత్వంతో కలిపి ముందుకు తీసుకెళ్లాలి. పండుగ కాలంలో చేసే దాతృత్వ కార్యక్రమాలు, పర్యావరణ రక్షణ కార్యక్రమాలు, పరస్పర సహాయసంబంధాలపై ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా పండుగ ఒక ఆధ్యాత్మిక తేనె గానే కాకుండా సామాజిక సేవా దినంగా మారుతుంది. పండుగ వేళ మనకు వచ్చిన సంపదతో పరస్పర విస్తృత సహకారం చేయడం, వృద్ధులపట్ల, శ్రామికులపట్ల కరుణ చూపించడం వలన ఆ పండుగల మూలరూపం నిలచిపోతుందిఇది ఒక నిర్దిష్ట ప్రయోగంగా కూడా చూడవచ్చు పండుగలను మాత్రమే జరుపుకుంటూ ఉండే యవతను పండుగవ్యాఖ్య, కథా సంవేదనల ద్వారా ఆకర్షించాలి. శిశు వులకి బొమ్మలుగా, కథలుగా, పాటలుగా అర్థం చెప్పటం ప్రారంభమే గొప్ప మార్పు. పెద్దలకి తెలుగు బోధా సమ్మేళనాలు, గ్రామస్థాయిలలో వచనాల పరంపర, యువతకు ప్రమాణపత్రాలతో సేవా కార్యక్రమాలు మొదలవడంతో మన సంప్రదాయం సకలమవుతుంది. సంస్కార పరివర్తనానికి ఒక అదనపు మార్గం పరిశోధన ద్వారా ఆధారాలుగా ఎదగడం. పూర్వీకుల అనుభవాలతో పాటు సమకాలీన విజ్ఞానాన్ని సమన్వయం చేస్తూ పండుగల శాస్త్రబోధను ప్రజలకు అందుబాటులో పెట్టడం మంచి మార్గం. శాస్త్రవేత్తలు, సంస్కృత పండితులు, సామాజిక శాస్త్రవేత్తలు కలిసి వృత్తిపరమైన పరిశోధనలు, పత్రికలు, డాక్యుమెంటరీలు రూపొందిస్తే ఆ పండుగల వెనుక ఉన్న ముఖ్య సిద్ధాంతాలు మనసులకు చేరుస్తాయి. ముఖ్యంగా మరో విషయం గుర్తుంచుకోవాలి పండుగలు కేవలం అనుకరణంగా, రూపంగా మాత్రమే ఉండకూడదు. వాటిని మనం మన రోజువారీ జీవిత ప్రమాణాలుగా మార్చుకోవాలి సనాతన ధర్మం అంటే జపము, పూజ మాత్రమే కాదుబీ సత్యనిష్ఠ, దయ, ఆత్మ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పుత్రపుత్రికల శ్రద్ధఇవి ఆ ధర్మానికి మూలంలా ఉంటాయి. పండుగలు ఆ మూల సిద్ధాంతాలను బోధించే పద్ధతులు. వాటి సారాన్ని తెలుసుకుని వాటిని మన పనుల్లో ఆసక్తిగా అమలు చేస్తేనే పండుగల అసలు ఉద్దేశ్యం నిబద్ధతగా నిలుస్తుందిమనం ఎటు వెళ్తున్నామో నిర్ణయించక ముందు, గతాన్ని గుర్తుచేసుకుందాం. మన దైవిక సంప్రదాయాలు మన ప్రాచీన విజ్ఞానానికి, జీవన నియమాలకు ఒక మూలస్తంభం. యువతకు ఆ మూలస్థంభాల్ని అందించకపోవడం అంటే వారి ఆత్మీయ, మానసిక దిశకు భ్రమ కలిగించడం. అందుకే ఇపుడు ప్రతి కుటుంబం, పాఠశాల, వేదిక ఒక చిన్న పాఠశాలంలా పని చేసి పండుగల వెనుకున్న గురుకథను, శాస్త్రబోధను తెలుగులో చెప్పాలి. ఇలా చేస్తేనే మన సంప్రదాయం సమృద్ధిగా పరిరక్షించబడుతుంది, యువత కలలో ఆ సాంప్రదాయాన్ని గర్వంగా స్వీకరించి భవిష్యత్తుకి బలమైన వారసత్వాన్ని అందిస్తుంది పరిమిత కాలంలో వేలాది మార్గాలు సూచించవచ్చు. కానీ చివరగా చెప్పదలచుకున్నది ఇదే పండుగలలో ఉన్న అందమైన సందేశాలు మనం గుర్తుపెట్టాలి, వాటిని మనుషుల జీవితానికి మార్గదర్శకం చేయాలి, పిల్లలలో ఆ భావాన్ని బుడగగా నాటాలి. పండుగ మీ ఇల్లు వెలిగించే దీపం అయితే, ఆ దీపం యొక్క అర్థం మన మనస్సులో వెలిగిన విజ్ఞానమే. ఆ విజ్ఞానాన్ని వినియోగించుకుంటూ భావశక్తితో, కర్మశక్తితో, సేవారూపంతో ముందుకెళ్లుదాంసి హెచ్. కాశీ విశ్వనాథ్‌ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,తెలంగాణ బ్రాంచ్‌జాయింట్ సెక్రటరీ,

ఆల్ ఇండియా

ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరమ్.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**బీర్ పూర్, సెప్టెంబర్ 08, (ప్రజాజ్యోతి)**

బీర్ పూర్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని ఎంఈఓ నాగభూషణం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మండలంలోని 15 మంది రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి మరియు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో భీమేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజు, మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యరాజ్, మరియు ఎంఈఓ నాగభూషణం ముఖ్య అతిథిలుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుబ్బరాజేశ్వరస్వామి సేవలో జగిత్యాల కలెక్టర్ దంపతుల ఆరాధన

### భక్తి, సేవ, సమాజసంకల్పం దేవాలయముల మహత్తు

**జగిత్యాల అర్బన్, సెప్టెంబర్08,ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల కొనపూర్ గ్రామంలో కోలువై ఉన్న శ్రీ దుబ్బరాజేశ్వర స్వామివారి ఆలయంలో 2025 సెప్టెంబర్08 సోమవారంరోజున ఉదయం 9:00 గంటలకు జగిత్యాల జిల్లా కలెక్టర్ దంపతులుశ్రీదుబ్బరాజేశ్వరస్వామి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు మరియు అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్నారు కలెక్టర్ దంపతులకు దేవాలయ కార్యనిర్వహణాధికారి అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కలెక్టర్ దంపతులకు వేదమూలక ఆశీర్వాదాలు స్వామివారి శేష వస్త్రం చిత్రపటాలు,ప్రసాదాలు అందజేశారు హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం దేవాలయం కేవలం ఆధ్యాత్మిక స్థలం మాత్రమే కాదు భక్తి,ధర్మచరణం సామాజిక సమరస్యం నీతి సేవాభావం వంటి విలువలకు కేంద్రం వేదాలు, ఉపనిషత్తులు పురాణాలు దేవాలయ పూజలు అభిషేకాలను గౌరవపూర్వకంగా సూచిస్తాయి పూజలు అభిషేకం హెూమం వంటి కార్యములు మనస్సును పరిశుద్ధం చేసి, ధర్మాన్ని స్థాపించడానికి సహాయపడతాయిదేవాలయాలు సమాజంలో మంచిమార్గదర్శకత్వం కల్పించేవి భక్తులు యువత పిల్లలు ప్రతి పూజ, వ్రత, ఉత్సవంలో ధర్మం, సమాజ సేవ, పరస్పర గౌరవం వంటి విలువలను నేర్చుకుంటారు. జగిత్యాల కలెక్టర్ దంపతులు ఈ భక్తి కార్యక్రమంలో పాల్గొనడం ప్రభుత్వ అధికారి మార్గదర్శకతను సూచిస్తూ ప్రజలకు మంచి ఉదాహరణ సృష్టించిందిదేవాలయములు కేవలం కట్టడాలు కాకుండాభక్తి సేవ ధర్మచరణం ఆధ్యాత్మిక పరిపూర్ణతకుకేంద్రంగా నిలుస్తాయి ప్రతి వ్యక్తి దేవాలయ సేవ ద్వారా ఆత్మశుద్ధి, సామాజిక బాధ్యతల అనుభవాన్ని పొందగలడు అని ఆలయ అర్చకులు అన్నారు

# ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం



**కోరుట్ల సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలోని 17 వార్డు గంగంపేట్ లో రేషన్ షాప్ వద్ద ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యాన్ని ఇస్తున్నందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 17,వ వార్డ్ ప్రజలు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలం తెరాస ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డ్ ఇచ్చిన దాఖలాలు లేవని, పెండ్లి అయి పిల్లలు 09 సంవత్సరాల వయసు వచ్చిన గాని రేషన్ కార్డులో పేరు లేదని, కొత్త రేషన్ కార్డ్ లేక ప్రభుత్వ పథకాలకు దూరమై ఉంది పేదవారు బాధపడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ 06 నెలల్లో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డ్ ఇవ్వడం చాలా సంతోషకరమని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదవాడికి సన్నబియ్యం ప్రతి ఒక్కరికి 06 కిలోల చొప్పున సన్నబియ్యం పంచుతున్న ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంనికే సాధ్యమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ఏ సన్న బియ్యాన్ని తింటున్నారో ఆ సన్న బియ్యాన్ని పేద ప్రజలు ఇస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 వార్డ్ మాజీ కౌన్సిలర్, వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోగ్రబి, అక్బర్, నరేష్, అబు శాన్, సోనీ, వాజీద్, సురేష్, సమిద్,రాజేందర్, తబ్రేస్, గయాస్, ధర్మరాజ్, కైసర్, షహీద్,రాములు, పసి, షేకిల్ రెహమాన్, శంకర్, చాంద్, షేకిల్ తదితరులు పాల్గొన్నారు.

## 16,వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కరించాలని

# కమిషనర్‌కు వినతి పత్రం

**కోరుట్ల సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలోని 16, వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డు ప్రజలు తెలంగాణ స్టేట్ సెక్రటరీ, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ తో కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా పెరుగుతోందని, బోర్లు ఎండిపోవడంతో ప్రజలు పూర్తిగా మున్సిపల్ నీటి సరఫరాపైనే ఆధారపడ్డారని తెలిపారు. ఒక రోజు నీరు వస్తూ మరొక రోజు రాకపోవడం, వస్తున్నా గానీ నీరు తక్కువ ప్రెషర్‌లో రావడం వలన మహిళలు, చిన్నపిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ ప్రతిరోజూ నీటి సరఫరా నిరంతరంగా చేయాలని,



అవసరమైతే తక్షణం ట్యాంకర్ సదుపాయం కల్పించాలని, దీర్ఘకాలిక పరిష్కారంగా కొత్త పైప్‌లైన్ లేదా కొత్త సోర్స్ ఏర్పాటు చేయాలని కమీషనర్ ను కోరారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి



**కోరుట్ల సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి ప్రతినిది**
గత మూడు సంవత్సరాల పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల జగిత్యాల జిల్లా అధ్యకుడు పోతని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణంలో విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం అన్యాయమని అన్నారు. గవర్నమెంట్ ఫీజులు ఇవ్వకుండా, విద్యార్థులు ఫీజులు కట్టకుండా కళాశాలలు ఏ విధంగా నడుపుతారని ప్రశ్నించారు. దాదాపు సంవత్సరం నుండి విద్యార్థిని విద్యార్థులు అందరూ పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రికి స్కాలర్షిప్ ల గురించి ఉత్తరాలు రాయడం జరిగిందని, కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు కూడా ఎన్నోసార్లు సచివాలయంకు వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హాజీపూర లో వీధి కుక్కలు పట్టివేత



**కోరుట్ల, సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**
వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన అన్ని చర్యలను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.సోమవారం స్వతంత్ర ఎనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎంఏ రఫీ2,వ వార్డుహాజీపూర లో వీధి కుక్కలను పట్టకున్నట్లు తెలిపారు. వీధి కుక్కలను పట్టుకొని ఏబిసి సెంటర్ కు తరలించి వాటికి ఆపరేషన్ చేయించి తిరిగి వదిలిపెడతామన్నారు. పట్టణంలో వీధి కుక్కలను నియంత్రించేందుకు ఇకపై ప్రతిరోజూ వీధి కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయ అవార్డు

**కోరుట్ల , సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**



2001 నుండి 2023 సంవత్సరాలలో జగిత్యాల జిల్లాలోని సాతారం ఐలాపూర్, తక్కలపల్లి పాఠశాలలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి, 2023 లో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతిపై నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కోనాపూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న చౌదారపు రాంప్రసాద్ కు నిజామాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు (జిహెచ్ఎం కేటగిరీలో) లభించింది. చౌదారపు రాంప్రసాద్ గత పది సంవత్సరాలుగా తాను పనిచేసిన పాఠశాలలలో గణిత స్టడీ మెటీరియల్ పంపిణీ, గణిత సూత్రాల కార్డులు పంపిణీ, గణిత ల్యాబ్ ఏర్పాటు చేశారు. జనవిజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా, తెలంగాణ గణితఫోరం రాష్ట్ర సలహాదారునిగా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. నాలుగుసార్లు ఎస్సీఈఆర్టీ రాష్ట్ర గణిత సెమినార్ కు ఎంపిక అయ్యారు. 2022 లో జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యారు.

## మీనాక్షి నటరాజ్ తో సమావేశమైన అంజన్ కుమార్

**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి**



AICC ఇంచార్జ్ తెలంగాణ మీనాక్షి నటరాజ్ తో సోమ వారం సమావేశమై కాంగ్రెస్ పార్టీ సంస్థత ఎన్ని కలపై చర్చి ంచడం, అదేవిధంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిస్థితిపై సమీక్షించవలసిందిగా పిసిసి రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్,జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు స్థానికంగా స్పందించడం జరిగింది.